**:: ధనుర్మాసోత్సవమ్ :: శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ::**

**:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 10.01.2022 ::**

**:: సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::**

**:: గానం : శ్రీమతి నల్లాన్ చక్రవర్తుల శ్రీదేవి, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి, తి.తి.దే. ::**

**01.** పల్లవి :

సంతతా శ్రిత మోహ శౌరీ ... కృష్ణా కృష్ణా ।
ఇంద్రనీలపు ఛాయ నెసగు తిరు మేనుగల ॥
॥ సంతతాశ్రిత ॥

**02.** చరణం :

పెనురవంబున భూమి వణికించు ధ్వని గల్గు ।
అనఘ నీ శంఖమును బోలు శంఖములు ।
అతి శ్లాఘ్య తరమైన ఆ పటహా వాద్యములు ।
కుతుకముతో మంగళము కోని పాడెడు వారి సమకూర్చుమా ॥
॥ సంతతాశ్రిత ॥

**03.** చరణం :

మేల్కట్లు ధ్వజ పటము మేలైన దీపములు ।
చాలనిడు వటపత్ర శయనా కృష్ణా ।
మార్గళిని నీరాడ మాకు వలసిన వన్ని ।
శరణాగతులమైన మాకు సాంగముగా సమకూర్చుమా ॥
॥ సంతతాశ్రిత ॥

\- - -